గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం,ఉండవల్లి గ్రామం సర్వే నెం.173/1 మరియు 174/2లలో య.5-50 1/2 శెంట్ల భూమి గురించి బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు అయిన గుంటూరు సిటీ, చంద్రమౌళీ నగర్ కాపురస్తులు క్రొత్తపల్లి సుందర రామయ్య చౌదరి గారి కుమారుడు రమేష్ కృష్ణ చంద్ర, వీరి కుమార్తె పమిడి వెంకట ప్రసాదబాబు గారి భార్య పమిడి చంద్రిక గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,మా క్లయింట్లులో 1వ వారు అయిన క్రొత్తపల్లి రమేష్ కృష్ణ చంద్ర గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులలో 1వ అయిటం ఆస్తిని విక్రయ దస్తావేజు నెం.3074/1979 యస్.ఆర్.ఓ.మంగళగిరి ద్వారాను, 2వ అయిటం ఆస్తిని దఖలు దస్తావేజు నెం. 629/2006ను రద్దుపరచి యస్.ఆర్.ఓ.కొరిటెపాడులో రద్దు దస్తావేజు నెం.6043/2022 ద్వారాను, 3వ అయిటం ఆస్తిని దఖలు దస్తావేజు నెం. 2789/2022 యస్.ఆర్.ఓ. మంగళగిరి ద్వారాను మరియు మా క్లయింట్లలో 2వ వారు పమిడి వెంకట ప్రసాదబాబు గారి భార్య పమిడి చంద్రిక గారు 4వ అయిటం ఆస్తిని దఖలు దస్తావేజు నెం.630/2006 మరియు 5వ అయిటం ఆస్తిని 631/2006 యస్.ఆర్.ఓ.మంగళగిరి ద్వారాను పై విధముగా మా క్లయింట్లకు వివిధ రిజిస్టర్ దస్తావేజులు ద్వారానూ సంక్రమించిన ఆస్తులను వారి వారి స్వాధీన హక్కు భుక్తములలో ఉంచుకొని సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో నేటికీ అనుభవించుచున్నారు.అట్టి ఆస్తులను కొంతమంది దుర్బుద్ధి,దురుద్దేశంతో, అక్రమంగా లబ్ధిపొందాలని తప్పుడు దస్తావేజులు సృష్టించుకొని/కల్పించుకొని దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులను అమ్ముటకు కొన్ని జిరాక్స్ కాగితాలు పట్టుకుని వారికి గల పరిచయాలను ఉపయోగించి కొనుగోలుదారులుకు మా క్లయింట్లకు చెందిన ఆస్తులను చూపించుచూ క్రయ,విక్రయ బయానాలు పొందు ప్రయత్నాలు చేయుచున్నారని మా క్లయింట్లకు తెలియవచ్చినది. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులపై మా క్లయింట్లు మాత్రమే పూర్తి స్వాధీన హక్కుదారులని,దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులును మాక్లయింట్లు ఇరువురు ఎక్కడా కూదాను అనగా, ప్రభుత్వరంగ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక లావాదేవీలు జరుపు సంస్థలు మరియు ఏ ఒక్క ప్రైవేటు వ్యక్తి/లు వద్ద కూదాను ఎట్టి తాకట్టు,తనఖా వగైరాలు జరిపిఉండలేదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.అంతేకాక కొంత మంది తప్పుడు ప్రచారంచేయుచూ తప్పుడు/కల్పిత దస్తావేజులు పట్టుకొని షెడ్యూలు ఆస్తులు వారివిగా చెప్పుకొనుచూ అమ్ముతామని, తాకట్టు, తనఖ పెడతామని ఊరువాడ తిరుగుతున్న వ్యక్తి/లు యొక్క మాయమాటలు నమ్మవద్దని, అటువంటి వ్యక్తి/లు గురించి తెలిసిన వారు మా క్లయింట్లుకు గాని లేదా మాకు గాని తగు సమాచారం ఇవ్వవలసిందిగాను, అట్టి తప్పుడు ప్రచారం/ దస్తావేజులు సృష్టించిన వారిపై మా క్లయింట్లు తీసుకొనే చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యుల గుదురని ఈ ప్రకటన ద్వారా యావన్మంది ప్రజలకు తెలియజేయడమైనది.

షెడ్యూలు:1వ అయిటం: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ డి., ఉండవల్లి గ్రామం లోని సర్వే నెం. 173/1లో య.4-16శెంట్లు మరియు సర్వే నెం.174/2లో య1-81 శెంట్లు మింజుమలె రెండు సర్వే నెంబర్లు తాలూకు ఏక ప్రదేశముగా వున్న య.1-51 1/2శెంట్లు శేరి మెరకభూమికి హద్దులు:తూర్పు:కొల్లి ప్రసాదరావు క్రయం పొందిన భూమి,దక్షిణం: వాడపల్లి చల్లయ్యభూమి,పడమర:డిటో డిటో వారిభూమి,ఉత్తరం:పి.దబ్బ్యు.డి.వారిభూమి.

2వ అయిటం: గుంటూరు డి., మంగళగిరి సబ్ డి., ఉండవల్లి గ్రామ డి.నెం.173/1 య. 4-16 శెంట్లున్నూ, డి.నెం.174/2 య.1-81శెంట్లున్నూ వెరశి రెండు నెంబర్లు బాపతు మింజుమలె య.3-99శెంట్లలో య.1-33శెంట్ల భూమికి హద్దులు: ట్రంక్ రోడ్డు హద్దు, [illegible]

3వ అయిటం: [illegible]

4వ అయిటం: [illegible]

5వ అయిటం: [illegible]

బాపూడి రంగ రాజు, బాపూడి యజ్ఞదత్, న్యాయవాదులు, రైలు పేట, గుంటూరు. సెల్: 98483 91848

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం. ఇ-మెయిల్ ఐడి: ro1021@sib.co.in

Ref: RO/9021/REC/037/26-27 తేది: 17.09.2026

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

తేది: 17.09.2026, ప్రదేశం: విజయవాడ — అధీకృత అధికారి, చీఫ్ మేనేజర్

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.27-10-1/1, 1వ అంతస్తు, బ్లాక్ నెం.4, ఉమయా నివాస్,అత్తా రత్తయ్య స్ట్రీట్, గవర్నర్‌పేట, విజయవాడ-520002

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ.50,50,000/-	ధరావత్తు: రూ.5,05,000/-
ఇ-వేలం వెబ్‌సైట్	https://bankeauctions.com
ఆస్తి పరిశీలన తేదీ & సమయం	25-09-2026, ఉ॥ 10:30 నుండి సా॥ 4:00 వరకు
బిడ్లు సమర్పణకు చివరి తేదీ	21-10-2026, సా॥ 5:00 వరకు

ఇ-వేలం తేదీ మరియు సమయం: 22-10-2026, ఉ॥ 11:00 గం॥ నుండి మ॥ 1:00 గం॥ వరకు

[illegible]

తేది: 11-09-2026, స్థలం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఎన్నాళ్లీ వెతలు.. ఎన్నేళ్లు ఎదురుచూపులు

న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)

గత తెదేపా ప్రభుత్వ హయాంలో పేదవారి సొంతింటి కల నిజం చేయాలనే ఉద్దేశంతో పీఎంఏవై పథకం కింద పట్టణ పరిధిలోని చినరావూరులో రూ.62 కోట్లు వెచ్చించి ఆంధ్రప్రదేశ్ నివాస సముదాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ గృహాలు నిర్మించింది. ఇక్కడ గుడి, బడి, అంగన్‌వాడీ, ఉద్యానం, నిత్యావసర వస్తువుల మార్ట్, మినీ థియేటర్ ఇలా ప్రజల నిత్య జీవితంతో ముడిపడిన వసతులన్నింటినీ ఏర్పాటు చేస్తున్నామని అప్పట్లో అధికారులు తెలియజేశారు.

వసతులు కొరవడి.. లబ్ధిదారులందరూ ఈ ఇళ్లపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కాకపోతే, వాస్తవానికి వచ్చేసరికి ఆశించిన స్థాయిలో వసతులను ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అంతర్గత రహదారులు, వాటర్ ట్యాంకు నిర్మించలేదు. ఇప్పటికే వేసిన రహదారులు దెబ్బతిని పనుల్లో డొల్లతనం బహిర్గతమైంది. మరోవైపు, మున్సిపాలిటీ నుంచి వచ్చే తాగునీరు సకాలంలో సరఫరా కాకపోవడంతో చేతి పంపులే దిక్కు అయ్యాయి. పారిశుద్ధ్య నిర్వహణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇక్కడ మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


టిడ్కో ఇళ్ల చుట్టూ అలముకున్న ముళ్లపొదలు


అసంపూర్తిగా వాటర్‌ట్యాంకు

నిర్వహణ నాస్తి : గత తెదేపా ప్రభుత్వ హయాంలో మొదటి విడతలో లబ్ధిదారులు గృహప్రవేశాలు చేశారు. 2022లో లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించారు. మొత్తం 848 మంది లబ్ధిదారులకు 211 మంది మాత్రమే ప్రస్తుతం నివాసముంటున్నారు. ఇళ్లు సకాలంలోనే పూర్తి అయినప్పటికీ వాటిని లబ్ధిదారులకు అప్పగించడంలో కాలయాపన చేయడంతో నిర్వహణ లేక చుట్టూ పిచ్చి పొదలు, మొక్కలు పెరిగాయి. వసతుల లేమి, పరిసరాలు సరిగా లేకపోవడంతో ఇక్కడ తాము ఉండలేమని పలువురు లబ్ధిదారులు ఇంటిని అద్దెకు ఇచ్చేశారు. మరికొంతమంది ఇల్లు అమ్మేసుకున్నారు. ఈ క్రమంలోనే తమ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కనీస వసతులు కల్పించాలని నివాసితులు కోరుతున్నారు.

కేటగిరీ	కేంద్రం వాటా	రాష్ట్రం వాటా	లబ్ధిదారుని వాటా	బ్యాంకు రుణం	మొత్తం నిధులు	మొత్తం ఇళ్లు	ఉంటున్న లబ్ధిదారులు
300 ఎస్ఎఫ్‌టీ	1.5	5.05	1	0	6.55	176	48
365 ఎస్ఎఫ్‌టీ	1.5	2.65	0.25	3.15	7.55	576	131
430 ఎస్ఎఫ్‌టీ	1.5	2.90	0.50	3.65	8.55	96	32

(నిధులు రూ.లక్షల్లో)

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

పద్మశాలి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **పద్మశాలి కుల అవివాహిత** వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (20 ఆదివారం, సెప్టెంబరు 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **92475 20500 & 95501 28306** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కృషి

జిల్లా పరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యానాది కులానికి చెందిన 531 మందికి ఆధార్ కార్డులు లేవని గుర్తించినట్లు చెప్పారు. వారికి తహసీల్దార్ నుంచి డొమిసిల్ ధ్రువపత్రం ఇప్పించి. . ఆధార్ కార్డులు జారీ చేస్తున్నామన్నారు. గుంటూరులో అంబేడ్కర్ భవన్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నమోదు చేసిన మొత్తం కేసులు, ఉపసంహరించిన కేసుల వివరాలు అందజేయాలని పోలీస్‌శాఖ అధికారులకు సూచించారు. సంక్షేమ వసతిగృహాల్లో పక్కాగా మెనూ అమలు చేసేలా ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ.. కేసులు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉండకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పింఛను మంజూరు చేసేందుకు విద్యుత్తు కనెక్షన్ విధిగా ఉండాలని స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది చెబుతున్న నేపథ్యంలో వాటిపై దృష్టి సారించాలని సూచించారు. చట్టాలపై పోలీస్‌శాఖకు మరింత అవగాహన అవసరమన్నారు. పలువురు విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జులై నుంచి ప్రత్తిపాడులో కేసు పెడుతుంటే పోలీసులు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచర్ ప్రూఫ్ గ్లౌస్‌లు పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు మంజూరు చేసిన దుకాణాలు వారే అనుభవించాలని.. లబ్ధిదారులు ఇతరులకు ఇచ్చినా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్వో ఖాజావలి, ఇన్‌ఛార్జి డీఎస్‌డబ్ల్యూవో దుర్గాబాయి, పోలీస్‌శాఖ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ సాయికాంత్ వర్మ, పక్కనే డీఆర్వో ఖాజావలి, ఎమ్మెల్యే రామాంజనేయులు

'ఆడ పిల్లను రక్షిద్దాం'పై లఘు చిత్రాల పోటీలు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే : అంతర్జాతీయ బాలికా దినోత్సవం (అక్టోబరు 11) పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు 'ఆడ పిల్లలను రక్షిద్దాం' అనే అంశంపై లఘుచిత్రాల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.విజయలక్ష్మి తెలిపారు. గుంటూరులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, చేబ్రోలులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులని స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీ లోపు ఎంట్రీలు పంపాలని పేర్కొన్నారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వాటికి రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేల చొప్పున కలెక్టర్ చేతులమీదుగా అక్టోబరు 11న నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.


విద్యార్థి నిహాల్‌కు నగదు అందజేస్తున్న పోతినేని శ్రీనివాసరావు, చిత్రంలో ధనుంజయరావు తదితరులు

విద్యార్థి ప్రతిభకు ప్రోత్సాహం

మంత్రి లోకేశ్ ఓట్ల మెజార్టీకి సమానమైన నగదు అందజేత

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: పదో తరగతిలో ప్రతిభ కనబరిచి 593 మార్కులు సాధించిన తాడేపల్లిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి జెటిలింగ్ నిహాల్‌కు రూ.91,413 నగదును ప్రోత్సాహకంగా అందజేశారు. మంత్రి నారాలోకేశ్‌కి మంగళగిరి నియోజకవర్గంలో 91,413 ఓట్లు మెజార్టీ సాధించారు. ఇందుకు సమానమైన నగదును సదరు విద్యార్థికి దుగ్గిరాల మండలం రేవేంద్రపాడుకు చెందిన ఎంపీటీసీ సభ్యుడు కొప్పుల మధుబాబు ప్రోత్సాహకంగా సమకూర్చారు. ఈమేరకు నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో విద్యార్థికి ఈ మొత్తాన్ని తెదేపా గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు గుత్తికొండ ధనుంజయరావు, నాయకులు పడవల మహేష్, మాదల రమేష్, ఏళ్ల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడలో ఆక్రమణలు తొలగించాలి

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: యర్రబాలెం పారిశ్రామికవాడ పరిధిలో రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని సిబ్బందిని ఏపీఐఐసీ గుంటూరు జోన్ డిప్యూటీ జోనల్ మేనేజర్, ఐలా కమిషనర్ అబ్దుల్ రహీమ్ ఆదేశించారు. పారిశ్రామికవాడలో అధ్యక్షులు రామరాజు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అవసరమైన రహదారులు, డ్రెయినేజీల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. ఆప్కో నుంచి పరిశ్రమలకు వెళ్లే రహదారికి ఇరువైపులా ఆక్రమణలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, త్వరలో సర్వే చేసి ఆక్రమణలను తొలగిస్తామన్నారు. అనంతరం ఆక్రమణలకు గురైన ప్రాంతాలను స్థానిక తెదేపా నాయకులు, అసోసియేషన్ ప్రతినిధులు, ఏపీఐఐసీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. కొన్ని ప్రాంతాలను ప్రైవేటు వ్యక్తులు లారీలు నిలిపేందుకు వినియోగించడం, మట్టి నిల్వచేయడం, ఇళ్లు నిర్మించి ఉండటాన్ని గుర్తించి వాటిని తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సీతారామశర్మ, ఐలా పూర్వ ఛైర్మన్ ఆకుల అజయ్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో కార్డియాక్ నర్సింగ్ సదస్సు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి ఎయిమ్స్‌లో ఈనెల 21, 22 తేదీల్లో నర్సింగ్ కళాశాల ఆధ్వర్యాన మూడో జాతీయ కార్డియాక్ నర్సింగ్ సదస్సు-2026 నిర్వహించనున్నట్లు వైద్యశాల వర్గాలు ప్రకటించాయి. అధ్యాపకులు, వివిధ ఆరోగ్య రంగ నిపుణులు పాల్గొని కార్డియాక్ నర్సింగ్‌కు సంబంధించిన అంశాలపై శాస్త్రీయ అవగాహన కల్పించనున్నారు. ఎయిమ్స్ సీఈవో అహంతేమ్ శాంతా సింగ్ సదస్సును ప్రారంభిస్తారు.

వైభవంగా వినాయకుడి నిమజ్జనం

తుళ్లూరు, న్యూస్‌టుడే: వినాయక చవితి పురస్కరించుకొని హైకోర్టు వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు. శనివారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హైకోర్టు అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎ.శ్రీనివాసరాజు, సెక్షన్ ఆఫీసర్ ఎన్.పీరుసాహెబ్, ఎన్‌సీహెచ్ సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, ఆర్.రామారావు, బి.విక్రమ్‌దేవ్, శరత్‌కుమార్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న హైకోర్టు ఉద్యోగులు

స్నేహితుల విందు విషాదాంతం

అనుమానాస్పద స్థితిలో ఐటీ ఉద్యోగి మృతి

హైదరాబాద్: కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో స్నేహితుల విందు విషాదంతో ముగిసింది. ఎస్సై మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని బాపట్ల జిల్లా కొల్లూరు మండలం చిలుమూరి వాసి భానువర్ధన్, బాపట్ల జిల్లా రేపల్లె మండలం చెరుకుపల్లికి చెందిన వినయ్‌కుమార్, గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం పేరకలపూడికి చెందిన మోహన్, పల్నాడు జిల్లా కారంపూడి వాసి గోపి ఇంజినీరింగ్‌లో స్నేహితులు. వినయ్‌కుమార్, మోహన్, గోపి కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలోని హైదర్‌నగర్‌లోని విజయసాయి రెసిడెన్సీలోని పెంట్‌హౌజ్‌లో ఉంటున్నారు. భానువర్ధన్ ఐటీ ఉద్యోగి కాగా.. గాజులరామారంలో ఉంటున్నాడు. స్నేహితులు విందు చేసుకునే క్రమంలో శుక్రవారం సాయంత్రం భానువర్ధన్ ఆఫీస్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వినయ్‌కుమార్ ఫ్లాట్‌కు రాత్రి 7 గంటల సమయంలో క్యాబ్‌లో వచ్చాడు. మోహన్ ఆరోగ్యం బాగా లేక నిద్రించగా.. ఆ తర్వాత గోపి మద్యం తాగి నిద్రించాడు. వినయ్‌కుమార్, భాను వర్ధన్ ఐదో అంతస్తులోని పెంట్‌హౌజ్ ముందు ఉన్న స్థలంలో శనివారం తెల్లవారుజాము వరకు మందు తాగారు. వినయ్‌కుమార్ అక్కడే మంచంలో నిద్రించగా.. భానువర్ధన్ ట్యాబ్‌లో సినిమా చూశాడు. ఉదయం 7 గంటల సమయంలో అపార్ట్‌మెంట్ ఆవరణలో భానువర్ధన్(27) పడిఉండటాన్ని పక్క అపార్ట్‌మెంట్ కాపలాదారుడు గమనించాడు. ఇదే విషయాన్ని విజయసాయి రెసిడెన్సీ కాపలాదారుడికి చెప్పాడు. అతను జరిగిన విషయం వినయ్‌కుమార్‌కు చెప్పగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన జరిగిన తీరును పరిశీలించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదవశాత్తు పడిపోయాడా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.


భానువర్ధన్ (పాత చిత్రం)

యువతిని మోసగించిన యువకుడిపై కేసు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పెళ్లి చేసుకుంటానని యువతిని మోసగించిన యువకుడిపై శనివారం పాతగుంటూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. కాకానికు చెందిన పల్లె సుష్మా (19) కొన్ని రోజులుగా గుంటూరు అంబేడ్కర్‌నగర్‌లోని తన అమ్మమ్మ ఇంటికి వస్తూ వెళుతుంది. ఈ క్రమంలో ఆ యువతికి అదే ప్రాంతానికి చెందిన శివధర్మ అనే యువకుడు పరిచయమయ్యాడు. సుష్మాను పెళ్లి చేసుకుంటానని మోసగించాడు. ఇటీవల సుష్మా తనను పెళ్లి చేసుకోవాలని శివధర్మపై ఒత్తిడి తెచ్చింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాత గుంటూరు పోలీసులు శివధర్మపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పల్నాడు జడ్పీ కార్యాలయం ఏర్పాటుపై సందిగ్ధం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు నుంచి పల్నాడు, బాపట్ల జిల్లా పరిషత్తులు విడిపోయి ఈ నెల 25 నుంచి కార్యక్రమాలు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా.. పల్నాడు జిల్లా పరిషత్తు కార్యాలయం ఏర్పాటుపై సందిగ్ధం నెలకొంది. నరసరావుపేటకు ఐదు కిలోమీటర్ల దూరంలో గల ములకలూరులోని మైనార్టీల పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో పల్నాడు జడ్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సీఈవో వి.జ్యోతిబసు ప్రభుత్వానికి నివేదించారు. ప్రస్తుతం కళాశాల ప్రాంగణంలోని భవనం ఖాళీగా ఉంది. దీన్ని సాంకేతిక శాఖకు గతంలోనే అప్పజెప్పారు. అక్కడ ఎలాంటి తరగతులు నిర్వహించకపోవడంతో తాత్కాలికంగా ఆ కళాశాల భవనాల్లో జడ్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు. అయితే.. అక్కడ కార్యాలయాన్ని ఏర్పాటు చేయవద్దని కొందరు మైనార్టీలు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుని కలిసి కోరినట్లు సమాచారం. ఆయన స్పందించి.. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో మాట్లాడారు. కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, జడ్పీ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగారు. తాత్కాలిక కార్యాలయం కోసం ప్రతిపాదించామని, భవనాన్ని స్వాధీనం చేసుకోలేదని చెప్పి ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు. దీంతో పల్నాడు జిల్లాపరిషత్తు కార్యాలయం ఏర్పాటు.. అధికారులకు సమస్యగా మారింది. ఈనెల 21, 22వ తేదీల్లో జడ్పీ సీఈవో, డిప్యూటీ సీఈవోలను నియమించిన తర్వాత సిబ్బందిని కేటాయించే అవకాశం ఉంది. 3 రోజుల వ్యవధిలో కార్యాలయ భవనాన్ని ఎంపిక చేసి అధికారులు, సిబ్బందికి అనుగుణంగా సీట్లు, కంప్యూటర్లు, సామగ్రి ఏర్పాటు చేయటం సాధ్యమవుతుందా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. కాగా బాపట్ల జిల్లాపరిషత్తు కార్యాలయాన్ని పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేయనుండడంతో అక్కడ సమస్య లేకుండా పోయింది.

నాలుగు మండలాల్లో స్వల్ప వర్షపాతం

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే : జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు నాలుగు మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదయింది. సగటు వర్షపాతం ఒక మిల్లీమీటరు నమోదైంది. ప్రత్తిపాడు 8.2, కొల్లిపర 5.6, పెదనందిపాడు 2.2, తాడేపల్లిలో 1.2 మిల్లీ మీటర్ల మేర వాన పడింది.


గోడపత్రిక ఆవిష్కరిస్తున్న రాయపాటి గోపాలకృష్ణ, కొల్లా శ్రీనివాస్ తదితరులు

9న జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా విద్యార్థులు వారి సాంకేతిక ప్రతిభను ప్రదర్శించేందుకు ఇన్నోవెక్స్-2026 వేదిక కానుందని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ సూచించారు. అక్టోబర్ 9న జరగనున్న ఈ జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్‌కు సంబంధించిన గోడపత్రికను శనివారం విడుదల చేశారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌ను అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ ఆవిష్కరించారు. రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఫెస్ట్‌లో ప్రతిభ చాటిన వారికి రూ.3 లక్షల నగదు బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకత ఆలోచనలు, పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించటమే లక్ష్యంగా ఫెస్ట్ నిర్వహిస్తున్నామని గోపాలకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి కృష్ణప్రసాదు, ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్, రవీంద్ర, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యూపీఎల్‌లో మంగళగిరి క్రీడాకారిణి

'ఎక్స్' ద్వారా అభినందించిన మంత్రి లోకేశ్

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ఆంధ్రా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి క్రికెట్ స్టేడియంలో శనివారం ప్రారంభమైన మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్-1లో మంగళగిరికి చెందిన కడియం వాసవి అఖిలపావని రాయలసీమ జెన్‌స్టార్స్ జట్టులో పాల్గొన్నారు. పావని(డబ్ల్యూఏపీఎల్) మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో రాణించాలని మంత్రి నారాలోకేశ్ 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతోపాటు లీగ్‌లో పాల్గొంటున్న క్రీడాకారిణులందరూ అత్యుత్తమ ఆటతీరుతో రాణించి మంచి పేరు సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు.


కడియం వాసవి అఖిలపావని

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.ల్లో)

బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 236, చికెన్ స్కిన్‌లెస్ - 266.

కృష్ణా జిల్లాలో వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 236 చికెన్ స్కిన్‌లెస్ - 266.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

న్యాయవాదులకు జూనియర్ సివిల్ జడ్జిలుగా పోస్టింగ్

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో న్యాయవాదులుగా విధులు నిర్వహిస్తూ జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికైన ఏడుగురికి పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర హైకోర్టు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు నగరానికి చెందిన తురుమెళ్ల సుష్మను కర్నూలు జిల్లా నంద్యాల రెండో కోర్టుకు, వట్టిచెరుకూరు మండలం సొపాడుకు చెందిన అవ్వారి వెంకట నాగలక్ష్మి గాయత్రిని నర్సీపట్నం రెండో అదనపు కోర్టుకు, కాకుమానుకు చెందిన షేక్ రేష్మాను నందికొట్కూరులోని ఒకటో కోర్టుకు, కుంచనపల్లికి చెందిన లోకం సాయి శ్వేతను అమలాపురం ఒకటో కోర్టుకు, చిలకలూరిపేటకు చెందిన సాతులూరి యమునను కనిగిరి కోర్టుకి, బాపట్లకు చెందిన ఇమ్మడిశెట్టి యలమందరావును రామచంద్రపురం కోర్టుకు, పొన్నూరుకు చెందిన వట్టికూటి దివ్య చౌదరిని కొవ్వూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా నియమించారు. నూతనంగా నియమితులైన న్యాయమూర్తులు ఈనెల 26లోగా బాధ్యతలు స్వీకరించాలని హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల్లో తెలిపారు.

జూనియర్ సివిల్ జడ్జిల బదిలీ

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో ఇరువురు జూనియర్ సివిల్ జడ్జిలను బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. చిలకలూరిపేటలో ప్రధాన జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న కె.నరేంద్రరెడ్డిని విజయవాడలోని 8వ అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా నియమించారు. వినుకొండలో పనిచేస్తున్న ఎం.మహతిని విశాఖపట్నంలోని 7వ అదనపు జూనియర్ సివిల్‌కోర్టు జడ్జిగా నియమిస్తూ అక్కడ పనిచేస్తున్న కె.శ్రుతవిందను వినుకొండకు బదిలీ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది.

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

(c) eenadu